"నడుస్తూనే కనికిపాట్లు పడతారు మీరు కల కేమి భాగ్యం దయ రావాలి గానీ"

"రాతగ్గవాళ్ల మీాద వస్తుంది దయ"

"ఆ రాతగ్గవాళ్ల మీాద తట్టలతో గుమ్మరించుకోండి వున్న దంతా, మా కక్కర్లేదు"

"అక్కర్లేనివా డెందుకు వచ్చాడూ ?"

"అబ్బాయిమీాదా నామీాదా దయవుంది కనక పిలవడానికి వచ్చాడు, మీా దయకోసం కాదు"

"పిలు పెందుకో ?"

"ఎల్లుండి సత్యనారాయణవ్రతం చేసుకుంటున్నారు వాళ్లు"

"ఏమిటో యెల్లుండి విశేషం ?"

"మా లచ్చికి పుట్టినరోజూ, వాళ్లకి పెళ్లయిన రోజూను"

"........................"

"అతనికి తెలిసిన ట్టుందచందా లెవరికి తెలుసునూ ? మా లచ్చి కున్న సుఖమూ ఆనందమూ యెవరి కున్నాయీ మాలోను ?"

"ప్రయాణం కాబోలు"

"కాక ?"

"........................"

"మానాన్నా ?"

"........................"

"మానగలనా ?"

"........................"

"వోసి నీయిల్లు—నువ్వెక్కడ దాపరించావే నాకూ ?"

"ముద్దొస్తోంది నడక—ఇంకా గబగబా నడవండి......న న్నంటే నే నూరుకుంటానేం ? అబ్బో, నాకు పిసాళం యెత్తుకు వచ్చిం దంటే మొగు డయ్యాది మొద్దు లయ్యాది చెలిగేసి విడిచి పెడతాను......అన్నట్టు మరిచిపోయాను, కంసాలిదుకాణం మీాదికి వెళ్ళమనవలసింది. ఇప్పు డయితేం, యీావెళ్ళడం వెళ్ళడం అక్కడి కయివు టే సరే, లేకపోతే వెళ్ళి వచ్చేదాకా విస్తరి వెయ్యాను పాంతో కుదురుతుంది చ—ప్పగా రోగం"

ని

"ఇదిగో !.........వోయ్ !,........ఏంచేస్తున్నా రండీ ?" మిమ్మల్నే.........వినపడదూ ?......అంగావస్త్రం పరుచు కుని అరుగుమీాద పడుకుని వుండగా చూశాను, మళ్ళీ యెక్క డికి వెళ్ళారమ్మా యింట్లోనూ ?"

"..............."

"వెడితే వెళ్ళారు, కాస్త తలుపు దగ్గిరసావేసి వెళ్ళగూడదూ ? కుక్క చొరబడితే యేమి చేస్తురో ? ఓయ్......ఈ చుట్టు పక్కల అయినా వున్నట్టా లేనట్టా ?......ఎక్కడికో దాటారు, ఏమండోయ్ !"

"..............."

"ఏకాకోటావధానులు దగ్గిరో, యేపళ్ళంభొట్లు దగ్గిరో కూచుని తద్దినాల కభుర్లు చెప్పుకోడమే కాదూ ప్రయోజకత్వం ? పూర్వ పువాళ్ళు ఆకాస్త మట్టయినా సంపాదించి వుండకపోతే, ఈపాండి

"నే నిప్పుడు చేసింది___"

"తీరా, బంగారం యిచ్చేసిందిరా దేవుడా అని వొకటే రంధి, మరేం చెయ్యాలి? చూసిచూసి వస్తువు చేయించాలేరు, చేయించుకుంటే కళ్లతో చూడాలేరు. ఇంత కుచ్చితబ్బుద్ధీ, విషపుకళ్లూ యెక్కడా చూడలేదు"

"దిక్కుమాలిన దండకం మళ్లీ మొదలు, ఛా, నీమొగం యిూడ్చా"

"నామొగం యెందు కీడుస్తారూ? మిూవాళ్లందరూ ఏయేట్లో కలిశారూ? నన్నన్నా రంటే బాగా జరగదు, మిూ రేమనుకుంటున్నారో గాని"

"ఎవళ్లయినా వినిపోతారే; నవ్వుతారే"

"వింటే నాకేం భయమా? మిూ యిష్టంవచ్చినవాళ్లని తీసుకురండి యెవళ్లకి బుద్ధి లేదంటారో?"

"ఏమిటీ? మాటలు మహా___"

"కోమటీ కొత్తబెల్లమూనూ. కొంటే డబ్బుఖర్చు, తింటే కడుపునొప్పిని"

"....................."

"ఇంకా చూసుకోండి కోరచూపులు. ఇంటో కూచుని ఆడదానిమిూదే కాదూ అథార్టీ చెయ్యడం? వీధికి వెడితే గజగజలే"

"ఏమిటే యిూ అల్లరీ?"

"అదే నేనూ అడుగుతున్నాను"

"....................."

"................."

"మానరు···మానరు···మానరు"

"................."

"ఇదిగో, ఓయ్, ...... నల్లరాయి ! ...... ఏమండోయ్, మిమ్మల్నే ...... వెళ్ల నని చెప్పడాని కయినా నోరు విడదూ ?"

"................."

"నామాట కొట్టేసి, నాకు బదు లయినా చెప్పకుండా మీ రెలా నిద్రపోతారో చూస్తాను కాదూ ?......మొండివాడు రాజుకంటే బలవంతుడుట. చెవిటివాడి ముందు శంఖం వూదితే 'అది కొరకడం నీ తరమా నీ అబ్బతరమా ?' అన్నాడుట. వెర్రివాడికి పెళ్లాం దొరికితే గిల్లిగిల్లి చంపాడుట. 'ప్రజకి పెళ్లాడాను గాని, కూడు పెట్టడం మా కులంలోనే లే' దన్నాడుట. మానాన్న వద్దుమొర్రో అంటూనే వున్నాడు, మా అమ్మ వెలగబెట్టిం దీ సంబంధం. అనుక్షణమూ దాని జీవానికి పడి యేడుస్తూనే వున్నాను నేను. పెళ్లామనీ, బిడ్డలనీ, అచ్చటన్నీ, ముచ్చటనీ, ముద్దనీ మురిపెం అనీ, కష్టమనీ సుఖమనీ—యేమయినా తెలిస్తేనా జన్మకి ? ఊరికే పెళ్లాడగానే సరా ? అస లీ వంశమే యిలాంటిది. తాతముత్తాతల దగ్గిర్నుంచీ వస్తోందిట పెళ్లా న్నేడిపించడం యీ పాడుకొంపలో. ఇంత కొయ్యతనం యెక్కడా చూడలేదు. ఎన్ని మాట లన్నాదున్నపోతుమీద వాన కురిసినట్టే—"

"వోసి నీయిల్లు—" :

"మీయిల్లే, మీబతుకే, అదేదో మీకే"

"నోరు మూస్తావా ముయ్యవా ?"

"మీా చేతు లేమయి పోయాయిా ?"

" .............. "

"....................."

"పడుకోనివ్వవుటే ?"

"సుందరంగారి యింటికి వెళ్లాటప్పటికి నాకు చంద్రహారం రానివ్వరూ ?"

"..............."

"నా మాట వినండి. ఇవాళా రేపూ కష్టపడితే చంద్రహారం అయిపోతుంది. తరవాత, నేను సుందరంగారి వూరు వెళ్లాక వారంరోజులు రాత్రీపగలూ ఏకనిద్రపోవచ్చు, మధ్యమధ్య వులిక్కిపడి లేచి అత్తినరు వేసుకుంటూ"

"ఒక్కక్షణం నిద్రపోకపోతే నాకు తలనొప్పి వస్తుందే"

"చెప్పగానే వినకపోతే నాకు వొళ్లు మండుకుపోతుం దండీ"

"ఊరికే పడుకున్నా నని పేరు. నువ్వు భోజనం చేసివచ్చా టప్పటి కిక్కడ వుంటే అడుగు"

"ఊరికే సద్దిచెబుతున్నా నని పేరు. మీారు లేచి దుకాణం మీాదికి వెళ్లేదాకా మీాకు మతివుండనిస్తే అడగండి"

"వోసి నీపట్టుదల——"

"అమ్మో మీా మొండితనం——"

"నన్ను వేపుకుని తినకే"

"నన్ను రాసి రంపాన పెట్టకండీ"

"నీ కెంతయినా పుణ్యం వస్తుందే"

"మా నాయనా, నా కింగ్లీషు చెప్పించకపోయే. నాకా మరో వృత్తి చేతకాకపోయె"

"చేతకాకపోవడమేం ? పొడుం పీల్చడం చేతకాలేదూ ? అది మీ నాయనకు చేతకాదుగా ? ఆయన మీకు నేర్పించలేదుగా?"

"పోనీ, అలాగే అను. మరిప్పు డేమి చెయ్యమంటావూ ?"

"అలా అడిగారు బాగుంది, చెబుతా వినండి. ఈకొంప తెగ నమ్మేసీ, యీ సంభావన్ల విద్వాంసులను విడిచిపెట్టేసీ సుందరంగారి వూరు వెళ్లిపోదాం రండి. వాళ్ల యింటి వెనక వున్న డాబాయిల్లు అమ్మకానికి వచ్చిందిట లేవండి. సుందరాన్ని బతిమాలి అతని బట్టలకొట్టులో అబ్బాయికి వాటా యిప్పిస్తాను, మనం రాజాంగంగా బతికవచ్చు పదండి."

"నువ్వంతదానవు కాదని కాను. కాని ముందుమాట అలా వుంచు. నేను నిన్ను తిడుతున్నానే అను. అయినా, ఆతిట్లు నాభిదగ్గిర్నుంచి వచ్చేవి కావు నమ్ము. నాదీ తొటాకమంటే. ఒక్క క్షణం నిద్రపోకుండా వుండలేకపోయాను గాని చంద్రహారం వేసుకుని నువ్వు కలకల్లాడుతూ వుంటే నేను చూడలేనూ"

"అయ్యో, దేవుడ ! మీ చూపే చెప్పుకోవాలి"

"పోనీ, అది నాకు గొప్ప కాదంటావా ?"

"ఇందాకా యే మయిం దాగొప్ప ?"

"ఇంకాకానూ గొప్ప కేమీ భంగం రాలేదు, బాగా నిదానించు. నన్నేడ్పించకు"

"ఈనక్క వినయాల కేం లెండి ?"

